క్లుప్తంగా

ధ్యానంతో మానసిక ప్రశాంతత

టెక్కలి: ధ్యానంతోనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం కలుగుతుందని ఆనందరిషి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విజయానంద్ గురూజీ అన్నారు. స్థానిక బీఎస్ అండ్ జేఆర్ కళాశాల ఆవరణలో బుధవారం ధ్యానం శిక్షణ తరగతులు ప్రారంభించారు. మానసిక పరివర్తనలో మార్పు రావాలంటే ధ్యానం చేయాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ కోత మురళీధర్‌తో పాటు సభ్యులు ఎం.దుర్యోధనరావు, కె.శ్రీనివాసరావు, కె.శివరామరాజు, ఈశ్వరరావు, బ్రహ్మానందం, ఎ.నగేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు


బహుమతితో విజేత జట్టు

టెక్కలి: భగవాన్ సత్యసాయి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సత్యసాయి యూనిట్ కప్ క్రికెట్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి పెద్ద మందిరం జట్టు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. అనంతరం జట్టు సభ్యులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి చంటి, ప్రతినిధులు బి.మల్లేశ్వరరావు, ఎం.నారాయణమూర్తి, చంద్రమౌళి, ఎ.గుప్త, లలితమ్మ, అప్పారావు, వెంకటవిజయకృష్ణ ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ


విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జోగారావు

సంతబొమ్మాళి: సూరాడవానిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ సూరాడ జోగారావు నోట్ పుస్తకాలు, పెన్నులను బుధవారం అందించారు. బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. హెచ్ఎం మూల రవికుమార్, ఉపాధ్యాయులు దుర్గారావు పాల్గొన్నారు.

రోగికి ఆర్థిక సాయం


సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: నర్సింగపల్లి గ్రామానికి చెందిన తోట వెంకటరమణ కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. వెంకటరమణ కుమార్తె టీబీ వ్యాధితో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, సర్సింగపల్లి సేవా సంఘం సభ్యులు రూ. 30,300 సేకరించారు. ఈ మొత్తాన్ని బాలిక కుటుంబ సభ్యులకు బుధవారం అందజేసినట్టు సేవాసంఘం సభ్యుడు ఎన్ని షణ్ముఖరావు తెలిపారు. కార్యక్రమంలో పెదరెట్టి మణి, దారపు పాపారావు, తోట ఆనందరావు, రట్టి తిరుపతిరావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

సోంపేట: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలోభాగంగా సోంపేట పట్టణంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం వద్ద బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీవో ప్రమీల, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, మల్లా వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

సోంపేట: ఇసుకను ఉచితంగా ఇస్తామంటూ ఇచ్చిన హామీని ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. సోంపేటలో కార్యకర్తలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల నాలుగో తేదీన జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. మండల కన్వీనర్ సంగారు లక్ష్మీనారాయణ, జుత్తు సింహాచలం, కర్రి సింహాచలం, టి.పాపారావు, చిన్నబాబు, రామారావు ఉన్నారు.

బదిలీ ఎంపీడీవోకు సన్మానం

కంచిలి: స్థానిక ఎంపీడీవోగా పనిచేసిన వి.నీరజ కొత్తూరు మండలానికి బదిలీ అయ్యారు. దీంతో ఆమెను స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం సాయంత్రం ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి దుశ్శాలువతో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లద్దు కేశవపాత్రో, కె.సురేష్, పి.మోహనరావు, జి.సింహాచలం, తిరుపతి, లక్ష్మీనారాయణ, సుమన్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో సత్ఫలితాలు

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంతో సత్ఫలితాలు ఉంటాయని ప్రకృతి వ్యవసాయ విధానం డివిజన్ మాస్టర్ ట్రైనర్ పి.సంజీవరావు అన్నారు. గోకర్ణపురం యూనిట్ పరిధి బూరగాం గ్రామంలో కషాయాల తయారీపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు.


కాశీబుగ్గ: గాంధీజీకి మాజీ సైనికుల నివాళి


ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం పాఠశాలలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న హెచ్‌ఎం విశ్వనాథం, ఉపాధ్యాయులు


టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు


కాశీబుగ్గ: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు

బాపూజీ మార్గం అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ చూపించిన మార్గం ప్రతిఒక్కరికీ అనుసరణీయమని వక్తలు అన్నారు. గాంధీ జయంతిని ఊరూరా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, గ్రంథాయాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని.. గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. మానవాళి చరిత్రలో ఒక సమున్నత శిఖరం గాంధీజీ అన్నారు. మహాత్ముని ఆశయాలు, ఆలోచనలను పాటించాలన్నారు. దేశానికి స్వాతంత్య్ర సాధనలో బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

–సాక్షి నెట్‌వర్క్


నందిగాంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్


కాశీబుగ్గ: బాపూజీకి మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్ల నివాళులు


మందస మండలం కొత్తపల్లి హైస్కూల్‌లో గాంధీ విగ్రహానికి చిన్నారుల నివాళి


ఇచ్ఛాపురం రూరల్: అరకబద్రలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ బోర పుష్ప


కాశీబుగ్గ: నివాళులర్పిస్తున్న నాయకులు


ఇచ్ఛాపురం రూరల్: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఎన్.వెంకటరావు


టెక్కలి గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ అట్ల సరోజనమ్మ, సిబ్బంది


టెక్కలి శాఖా గ్రంథాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చిన్నారులు


టెక్కలి: చాకిపల్లి ప్రభుత్వ పాఠశాలలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


వజ్రపుకొత్తూరు: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి తదితరులు


వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


సంతబొమ్మాళి: గాంధీ చిత్ర పటానికి హెచ్‌ఎం ఎ.రామారావు, విద్యార్థుల నివాళులు


ఇచ్ఛాపురం: గాంధీపార్కులో పారిశుద్ధ్య కార్మికులకు సత్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


కవిటి: మండల పరిషత్ కార్యాలయంలో జాతిపితకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ తదితరులు


కోటబొమ్మాళి: నిమ్మాడలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు


కంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఎంపీడీవో వి.నీరజ


సోంపేట: మహాత్ముని విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద

కలగా మిగిలిన రైతు బజార్!

- మంత్రి అచ్చెన్న శంకుస్థాపన చేసి ఏడేళ్లు
- ఖాళీగా పడి స్థలం, పాడైన పునాదులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో రైతు బజార్ ఏర్పాటు కలగానే మిగిలింది. ఇక్కడ రైతు బ జార్ ఉంటే మున్సిపాలిటీతోపాటు పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలకు చెందిన రైతుల కు అనుకూలంగా ఉండేది. పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 2018 జూన్ 11వ తేదీన అప్పటి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి హోదాలో కింజరాపు అచ్చెంనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ రైతు బజార్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. దీని కోసం రూ.50 లక్షలు ఎంఎంసీ నిధులు సైతం మంజూరు చేశారు. సదరు కాంట్రాక్టర్ పునాదులు తవ్వి పనులు ప్రారంభించారు. అయితే ఆ తరువాత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పునాదులతో స్తంభాలు వేయడాని కి సిద్ధం చేసి మధ్యలోనే వదిలేశారు. అప్పటి నుంచి రైతు బజార్ ఏర్పాటు ప్రక్రియ అలాగే మిగిలిపోయింది. 2019లో ఏర్పాటైన వైఎస్సార్‌సీపీ ప్రభు త్వం స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న పాఠశా ల ఆవరణలో రైతు బజార్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు పెట్టినప్పటికీ గత టీడీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ప్రయత్నాలు విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో రైతు బజార్ ఏర్పాటు చేస్తారనే ఆశను రైతులు వ్యక్తం చేస్తున్నారు.


రైతు బజారుకు వేసిన పునాదులు (ఇన్‌సెట్లో) రైతు బజారుకు శంకుస్థాపన చేసి శిలాఫలకం

రోడ్లపై వ్యాపారాలు

రైతు బజార్ లేకపోవడంతో రైతులు రోడ్డు పక్కనే కూరగాయలను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్దాన ప్రాంతం నుంచి వచ్చిన చిన్నపాటి రైతులు వాహనాల ట్రాఫిక్ మధ్యలోనే కూర్చొని కూరగాయలను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఒక్కోసారి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైన మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టిసారించి రైతు బజార్‌ను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.


రైతు బజారు లేక బస్టాండ్‌లో అమ్మకాలు చేస్తున్న రైతులు

సుప్రీంకోర్టు తీర్పు పునఃపరిశీలించాలి

కంచిలి: ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును పునఃపరిశీలించాలని, క్రీమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలని, దళితులను ఐక్యంగా ఉంచాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం సమావేశమయ్యారు. ఎస్సీల వర్గీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎస్సీలను ఐక్యంగా ఉంచాలన్నదే తమ విధానమని చెప్పారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా దేవరాజు, కార్యవర్గ సభ్యులు నగిరి మోహనరావు, డొప్ప వెంకటరావు, నూతలపాటి బాబూరావు తదితులున్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

టెక్కలి: ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని టెక్కలి కంద్రవీధిలోని గాంధీ మందిరంలో గాంధీ విగ్రహానికి బుధవారం వినతిపత్రం అందజేశారు. అలాగే స్థానిక కంద్రవీధిలో మురుగు కాలువ సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు కోత మధుసూదనరావు, నాయకులు పి.ఆనంద్, పి.ఉమామహేశ్వరరావు, ప్రభుదేవా, జోగారావు, వెంకట్రావు, భరత్‌కుమార్, కె.శంకర్‌ప్రసాద్ ఉన్నారు.


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మృతుని కుటుంబానికి పరామర్శ

సోంపేట: బారువ కొత్తూరు గ్రామానికి చెందిన రట్టి అప్పన్న పడవ ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి అప్పన్న కుటుంబ సభ్యులను బుదవారం పరామర్శించారు.

ఆస్పత్రి భవనాల పరిశీలన

బారువ మేజర్ పంచాయతీలో గత ప్రభుత్వం హయాంలో రూ. 6.6 కోట్లతో చేపడుతున్న సామాజిక ఆస్పత్రి భవన నిర్మాణ పనులను శ్యాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ తడక జోగారావు, పార్టీ నాయకులు మేరుగు తిరుపతి రెడ్డి, అమర లోకనాథం ఉన్నారు.


అప్పన్న కుటుంబాన్ని పరామర్శిస్తున్న శ్యాంప్రసాద్ రెడ్డి

కొబ్బరి మొక్కలు పంపిణీ

కవిటి: జాతీయ కొబ్బరి అభివృద్ధి బోర్డు (సీడీబీ) అందిస్తున్న ఆర్థికసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బి.అశోక్ అన్నారు. రాజపురంలో పలువురు రైతులకు ఆర్‌అండ్‌ఆర్‌జీ పథకం కింద కొబ్బరి మొక్కలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ పథకం కింద 55 ఎకరాల్లో 109 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో రూ.7.5 లక్షల ఆర్థికసాయాన్ని సీడీబీ ద్వారా అందించినట్టు కవిటి ఉద్యానశాఖ అధికారిణి పోలాకి మాధవీలత తెలిపారు. జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు, స్థానిక నేతలు సనపల కామేశ్వరరావు, బత్తిని హేమాచలం, బుడంకాయల సత్యన్నారాయణ, పుల్లట సంతోష్ ఉన్నారు.


కొబ్బరి మొక్కలను అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలి


ఇచ్ఛాపురం: కోర్టు పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: సమాజంలో జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌లో భాగస్వాములవ్వాలని జూనియర్ సివిల్‌జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్‌జడ్జికోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రమణయ్యరెడ్డి, న్యాయవాదులు దేవరాజు, డి.కృష్ణమూర్తిరెడ్డి, నాగరాజుపాత్రో, ప్రహల్లాదరెడ్డి, బైరాగిరెడ్డి, భగవాన్‌దాస్, మనోజ్ కుమార్‌సామంతో, మురళి పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి.వివేకానంద ఆధ్వర్యంలో తోటి న్యాయవాదులంతా కోర్టు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.దివాకర్, సభ్యులు పి.ఆనందరావు, ఎ.వైకుంఠరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విద్యుత్ కోత రేపు

కాశీబుగ్గ: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల నాలుగో తేదీన విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు పలాస డివిజన్ ఈఈ ఎగ్నేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 3, 4, 5, 6, 7, 8, 16, 17, 18 వార్డుల పరిధిలో అన్ని వీధులకు సరఫరాను నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం విధానంలో భాగంగా మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పలాస ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ గిరిబాబు తెలిపారు. తన కార్యాలంయలో బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఏడు, పలాస రూరల్ పరిధిలో మూడు, వజ్రపుకొత్తూరు మండలంలో ఐదు దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ.రెండు లక్షల రుసుంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదీన జిల్లా కేంద్రంలో లాటరీ విధానంలో దుకాణాలను కేటాయిస్తారని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ గిరిబాబు

సోంపేటలో వైద్య శిబిరం

సోంపేట: సోంపేట గాంధీనగర్‌లో జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. 190 మంది రోగులకు వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేశారు. మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, కూటమి నాయకులు బీన వంశీ, చిత్రాడ శేఖర్, దూసి మధు పాల్గొన్నారు.

బోరుభద్ర కోలాటం బృందానికి ఆహ్వానం

సంతబొమ్మాళి: బోరుభద్ర గ్రామానికి చెందిన సాయి గాయత్రి కోలాటం బృందానికి అరుదైన అవకాశం దక్కింది. తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో ప్రదర్శనకు ఆహ్వానం అందిందని గురువు హారిక బుధవారం తెలిపారు. ఈ నెల ఏడో తేదీన తమ బృందన ప్రదర్శన ఉంటుందన్నారు. ఎంపికైన కోలాటం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.